TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867




# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 144 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 30 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# పెద్దలకు ₹5 లక్షల

## ఆరోగ్య బీమా ప్రారంభం..

## ఎలా నమోదు చేసుకోవాలి?




**ఢిల్లీ / శాసనసభ :** పేద, ధనిక తారతమ్యం లేకుండా దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది.'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' (PMJAY) కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ (U-WIN)ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.

మిగతా »»2లో



# మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు

# శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు

**శాసనసభ / హైదరాబాద్ :** మూసీ నది పునరుజ్జీవ పనులకు ముహూర్తం ఖరారైంది. మూసీ పునరుజ్జీవ పనులపై తమ ప్రభుత్వం ముందుకే వెళుతుంది తప్ప వెనక్కి తగ్గేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. మొదట బాపూఘాట్ నుంచి పనులను ప్రారంభిస్తామన్నారు. నవంబర్ లోపు టెండర్లు పిలుస్తామని, మూసీ పునరుజ్జీవంపై ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయని, వారితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. మూసీ పునరుజ్జీవంపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే బీఆర్ఎస్ నేతలు చెప్పవచ్చని సూచించారు. తనను కలవడానికి అభ్యంతరమైతే మంత్రులు, అధికారులను కలిసి చెప్పాలన్నారు.

మిగతా »»2లో

- మూసీ పునరుజ్జీవ పనులపై ప్రభుత్వం ముందుకు వెళుతుందన్న ముఖ్యమంత్రి
- నవంబర్ 1వ తేదీన పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడి
- సచివాలయంలో పిచ్చాపాటిగా మాట్లాడిన ముఖ్యమంత్రి

## కాంగ్రెస్ పార్టీపై

# ఎన్నికల సంఘం ఆగ్రహం



- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై మండిపాటు
- ప్రతికూల ఫలితాలు వచ్చినప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- 1,600 పేజీలతో అధికారిక ప్రతిస్పందన విడుదల చేసిన ఈసీ

2

**ఢిల్లీ / శాసనసభ :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ కాంగ్రెస్ పార్టీ పదేపదే ఆరోపణలు చేస్తుండడంపై భారత ఎన్నికల సంఘం ఘాటుగా స్పందించింది. ప్రతికూల ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తోందంటూ విమర్శించింది. హస్తం పార్టీ వాదనను తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది.

## విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది...

# సంబరాలు చేయండి

- పబ్లిక్ హియరింగ్ ద్వారా ఛార్జీలు పెంచకుండా ఈఆర్సీని ఒప్పించగలిగామన్న కేటీఆర్
- తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్ల భారం పడకుండా ఆపామని వెల్లడి
- రాష్ట్ర చరిత్రలో పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారన్న కేటీఆర్

2



**శాసనసభ / హైదరాబాద్ :** విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) తిరస్కరించినందుకు గాను తెలంగాణవ్యాప్తంగా సంబరాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 10 నెలల కాలంలోనే రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని, కానీ ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్సీని బీఆర్ఎస్ ఒప్పించగలిగిందన్నారు.

## రూ.కోటి విలువైన స్థలం కబ్జా..

### సహకరించిన సబ్‌రిజిస్ట్రార్ జ్యోతి అరెస్ట్



**శాసనసభ / హైదరాబాద్ :** ఓ ఖాళీ స్థలంపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థలం యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువ పత్రాన్ని సృష్టించారు.సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు.ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న భారాస మహిళా నేత, మరో ఐదుగురిని ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు సబ్‌రిజిస్ట్రార్ జ్యోతిని మంగళవారం అరెస్టు చేసి మేడ్చల్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించింది.

మిగతా »»2లో

## రేవంత్ రెడ్డిని క్షమించమని దేవుడిని

# వేడుకుంటే...కేసులు పెట్టారు

- పాలకుడు దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పితే అరిష్టమని దేవుడికి మొక్కానన్న హరీశ్ రావు
- ఎనుముల రేవంత్ రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని ఎద్దేవా
- హామీలపై ప్రశ్నించినందుకు బేగంబజార్ పీఎస్‌లో కేసు పెట్టారని విమర్శ

2



**శాసనసభ / హైదరాబాద్ :** రేవంత్ రెడ్డిని క్షమించమని తాను దేవుడిని వేడుకున్నానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టమవుతుందని భావించి తానే దేవుడి వద్దకు వెళ్లానని... ప్రజలను కాపాడు... పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానని చెప్పారు. అలా మొక్కినందుకు కూడా తనపై కేసులు పెట్టారని మండిపడ్డారు.

# లులూ గ్రూప్ కు

## బెజవాడ స్వరాజ్

## మైదాన్-అంబేద్కర్ పేరు

## తీసేసి-వైసీపీ షాకింగ్..!



**శాసనసభ / అమరావతి:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై వైసీపీ ఇవాళ సంచలన ఆరోపణలు చేసింది. నగరం నడిబొడ్డున ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని చూస్తే కూటమి నాయకుల కడుపులు మండిపోతున్నాయని, ఎలాగైనా ఆ విగ్రహాన్ని తొలగించి స్వరాజ్ మైదాన్ ప్రాంతాన్ని లూలూ గ్రూప్‌కి ఇచ్చేయాలన్న కుట్ర జరుగుతోందని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ ఆరోపించారు.

మిగతా »»2లో

## 'నేనూ అందరిలాంటి అమ్మాయినే..

### సాధ్విని కాదు": విమర్శలపై జయా కిశోరీ రియాక్షన్



మిగతా »»2లో

## ప్రతి ఇంటి నుండి వివరాలను సేకరించడంపై దృష్టి పెట్టాలి



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వం రాష్ట్రంలో కులగణనను సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోంది.

మిగతా »»2లో

# ఏపీలో 'ఉచిత గ్యాస్'

## బుకింగ్స్ ప్రారంభం



**శాసనసభ / అమరావతి:** ఏపీలో దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కోసం బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆధార్, రేషన్ కార్డు ఉన్న ప్రతి గ్యాస్ వియోగదారుకు రూ.851 రాయితీ రానుంది.నాలుగు నెలలకొక సిలిండర్ చొప్పున ఏటా 3 ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నారు. వినియోగదారుడు చెల్లించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు మొదటి సిలిండర్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది.

( మొదటి పేజీ తరువాయి )

## పెద్దలకు ₹5 లక్షల ఆరోగ్య బీమా ప్రారంభం.. ఎలా నమోదు చేసుకోవాలి?

దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు లబ్ధి పొందుతారు. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్యబీమా లభిస్తుంది. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. సీజీహెచ్‌ఎస్, ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్‌స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ పథకాల కింద ఉన్న వయోవృద్ధులు వాటిని గానీ, ఏబీపీఎంజేఏవైని (AB-PMJAY) గానీ ఎంచుకోవచ్చు. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు.ఆయుష్మాన్ భారత్ కార్డు ఇలా..ఏబీపీఎంజేఏవై పథకంలో లబ్ధి పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. PMJAY పోర్టల్‌లో 'యామ్ ఐ ఎలిజిబుల్' ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. దీంతో beneficiary.nha.gov.in అనే వెబ్‌సైట్‌కి రీడైరెక్ట్ అవుతారు. అక్కడ క్యాప్చా, మొబైల్ నంబర్, ఓటీపీ ఎంటర్ చేయాలి. తర్వాత కేవైసీ కోసం వివరాలు నమోదు చేసి.. ఆమోదం కోసం చూడాలి. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ధ్రువీకరణ పత్రాల్లో ఆధార్ ఒక్కటే సరిపోతుందని ఇటీవల రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్రం పేర్కొంది.

## లులూ గ్రూప్ కు బెజవాడ స్వరాజ్ మైదాన్- అంబేద్కర్ పేరు తీసేసి-వైసీపీ షాకింగ్..!

దేశమంతా అంబేద్కర్ రాజ్యాంగంతో పాలన జరుగుతుంటే ఏపీలో మాత్రం రెడ్ బుక్ పాలన నడుస్తోందని జూపూడి మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత... ప్రపంచ మేధావి, పేద బడుగు వర్గాలకు మేలు చేసిన అంబేద్కర్ విగ్రహానికి కూడా కూటమి నేతలు నివాళులు అర్పించని విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ పేరును దుండగలు తొలగించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. తాజాగా రెండు రోజుల క్రితం అంబేద్కర్ పేరు కూడా తొలిగించి రాజ్యాంగ నిర్మాతను ఘోరంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వరుస పరిణామాలు చూస్తుంటే విడతల వారీగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే కుట్రకు తెరలేపారా అనే అనుమానాలు కలుగుతున్నాయని జూపూడి ఆందోళన వ్యక్తం చేశారు. మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని అడవుల్లో పెట్టాలా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్ పేరును తొలగించినప్పుడే వైసీపీ నేతలు, అంబేద్కర్ వాదులు పోలీసులకు, నేషనల్ ఎస్సీ కమిషన్‌కి ఫిర్యాదు చేస్తే... విగ్రహం ఏర్పాటు చేసిన వారి పేరునే ఉంచాలని ప్రభుత్వానికి చెప్పినా స్పందన లేదన్నారు.

## ప్రతి ఇంటి నుండి వివరాలను సేకరించడంపై దృష్టి పెట్టాలి

ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల పలు సమీక్షలను నిర్వహించారు.సోమవారం మేధావులతో సమావేశమై అభిప్రాయాలను స్వీకరించారు.మంగళవారం సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి వివరాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు.సర్వేలో లోపాలు లేకుండా గణాంకాలు సేకరించడం ముఖ్యం అని పేర్కొన్న డిప్యూటీ సీఎం, ఎన్యూమరేటర్లకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులను సర్వేలో భాగంగా ఉపయోగించాలనే ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఉపాధ్యాయుడు రోజుకు 5 నుండి 7 ఇండ్లను సందర్శించి, సర్వే ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించాల్సిన సూచనలున్నాయి.జిల్లా కలెక్టర్లను సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని, అవసరమైన మార్గదర్శకాలను ఇవ్వాలని డిప్యూటీ సీఎం అభ్యర్థించారు. ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు ఆకర్షణీయ వేతనం చెల్లించడం కోసం ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. గ్రామాల్లో సర్వే జరుగుతున్న సమయంలో వాటిని పర్యవేక్షించాలని కలెక్టర్లు కోరారు.ఈ సర్వే ద్వారా సేకరించిన వివరాలు ప్రభుత్వానికి విభిన్న విధాల్లో ఉపయోగపడతాయని, అందువల్ల సేకరణ పకడ్బందీగా ఉండాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రజలకు సర్వే జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు గురించి సమాచారం అందించేందుకు స్థానిక రెవెన్యూ యంత్రాంగం చాటింపు చేయాలని సూచించారు. నవంబర్ 6 నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టనున్నందున, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం కోరారు.

## 'నేనూ అందరిలాంటి అమ్మాయినే.. సాధ్విని కాదు": విమర్శలపై జయా కిశోరీ రియాక్షన్

దిల్లీ: లగ్జరీ బ్యాగ్‌తో కనిపించి, గాయకురాలు జయా కిశోరీ విమర్శలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఎయిర్‌పోర్టులో ఆమె రూ.రెండు లక్షల విలువైన డియోర్ బ్యాగ్‌తో ఉన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. దాంతో నెట్టింట్లో తనపై వచ్చిన నెగెటివ్ కామెంట్లపై ఆమె స్పందించారు."నేనూ అందరిలాంటి అమ్మాయినే. ఒక సాధారణమైన ఇంట్లో నా కుటుంబంతో కలిసి నివసిస్తున్నాను. కష్టపడి పనిచేయండి.. డబ్బు సంపాదించండి.. మీతోపాటు మీకుటుంబానికి మంచి జీవితాన్ని ఇవ్వండి.. మీ కలలు నెరవేర్చుకోండని యువతకు నేను చెప్తుంటాను" అని జయా కిశోరీ అన్నారు. అలాగే ఆ బ్యాగ్ లెదర్‌దనే విమర్శలు కూడా వచ్చాయి. వాటిపై ఆమె మాట్లాడుతూ.. "వినియోగదారులు కోరుకున్నట్టుగా ప్రత్యేకంగా రూపొందించిన బ్యాగ్ ఇది. అందుకే దానిపై నా పేరు కూడా ఉంటుంది. నేనెప్పుడు లెదర్ వాడలేదు. నా మాటలు పూర్తిగా గమనిస్తే.. ప్రతిదీ మాయ అని నేను ఎప్పుడూ చెప్పలేదు. డబ్బు సంపాదించొద్దు, అన్నింటిని త్యజించండి అని చెప్పలేదు. నేను చేయనివాటిని ఎలా చెప్తాను. నేను సాధ్విని కాదనే స్పష్టత నాకు మొదటినుంచి ఉంది. ఇదంతా నెగెటివ్ పబ్లిసిటీ" అని ఆమె చెప్పారు.తనను అనుసరించి, విశ్వసించేవారి కోసమే ఈ వివరణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకునేంత పిచ్చిదాన్ని కాదని వ్యాఖ్యానించారు. ఆమె లగ్జరీ బ్యాగ్‌తో కనిపించిన దృశ్యాలు వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. "డబ్బు, వస్తువులపై వ్యామోహం ఉండకూడదనేలా ఆమె బోధనలు ఉంటాయి" అంటూ కామెంట్లు పెట్టిన నేపథ్యంలో ఆమె స్పందన వచ్చింది.

# 'గ్రేటర్'లో అసెంబ్లీ సీట్లు డబుల్!

**- నియోజకవర్గాల పునర్విభజనకు అడుగులు**

**- మొత్తం సీట్లలో మహిళలకు మూడో వంతు!**

**- 2025-26లో దేశవ్యాప్తంగా జనగణన**



**శాసనసభ / హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా జనగణనను 2025 మొదట్లో ప్రారంభించి..2026లో పూర్తిచేసి జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనున్నారు.ఈ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయి. ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 26(1) ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాలనే అంశం పొందుపరిచారు. అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దేశవ్యాప్తంగా మొదలయ్యే ప్రక్రియలో ముందుకు సాగనున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 153కు పెరగనుంది. అంటే కొత్తగా 34 అసెంబ్లీ స్థానాలు ఏర్పడనున్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 అసెంబ్లీ స్థానాలు ఉండగా మరో 26 పెరిగి 50కు చేరే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్ నగర జనాభా అసాధారణ స్థాయిలో పెరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేపడుతుండటంతో రాష్ట్రంలో పెరిగే 34 సీట్లలో 26 సీట్లు గ్రేటర్‌లోనే పెరగనున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాలకు వస్తే సగటున ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున 8 సీట్లు పెరిగే అవకాశాలున్నాయి.


**రాష్ట్రంలో మహిళలకు 50 సీట్లు?**

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనతో పాటు మహిళా రిజర్వేషన్ల చట్టం కూడా అమలుచేసి 33 శాతం సీట్లను మహిళలకు కేటాయించనున్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు గత ఏడాది పార్లమెంటు ఆమోదముద్ర వేయటంతో చట్టంగా మారింది. ఈ బిల్లు ఆమోదించిన తర్వాత జరిగే జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం చెబుతోంది. అసెంబ్లీ సీట్లు 153కు పెరిగితే ఇందులో 50 సీట్ల దాకా మహిళల కోటాకింద వచ్చే అవకాశాలున్నాయి

**లోక్‌సభ సీట్ల పెంపుపై వివాదం**

పార్లమెంటు స్థానాల సంఖ్యను పెంచటం మాత్రం 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంది. కానీ ఇప్పుడు జనగణన 2025-26లోనే పూర్తవుతుంది. దీంతో ఈ జనగణననే పరిగణనలోకి తీసుకొని పార్లమెంటు స్థానాలు పెంచేలా మరో రాజ్యాంగ సవరణ అవసరం కావొచ్చని నియోజకవర్గాల పునర్విభజన నిపుణుడు ఇనగంటి రవికుమార్ తెలిపారు. ప్రస్తుత లోక్‌సభలో 545 సీట్లు ఉండగా పునర్విభజన తర్వాత 888కి పెంచుతామని ఎన్‌డీఏ ప్రభుత్వం లోపాయికారీగా చెబుతోంది. దీన్ని 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి పూర్తి చేయాలని భావిస్తోంది. మరోవైపు లోక్‌సభ స్థానాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందుకంటే సీట్ల పెరుగుదల జనాభా ప్రాతిపదికన జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ పాటించటంతో జనాభా తక్కువగా ఉంది. ఈ విషయంలో ఉత్తరాది రాష్ట్రాలు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో అక్కడ జనాభా పెరిగింది. ఇప్పుడు లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ, ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు వస్తాయి. దీంతో దక్షిణాది నుంచి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఓట్ల కోసం ఒట్లు పెట్టారు




**శాసనసభ /హైదరాబాద్:** రైతులకు డిసెంబరు 9న రుణమాఫీ చేయకపోవడంతో..పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు పడవని గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి.. దేవుళ్లపై ఒట్లు పెట్టారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో 42 లక్షల మందికి రుణమాఫీ అర్హత ఉంటే.. 20 లక్షల మందికి మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. పెళ్లి కాలేదని, చనిపోయిన భర్తకు ఆధార్‌లేదని, రేషన్ కార్డు లేదని కొర్రీలు పెట్టారని విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రైతాంగ నిరసన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్. సీఎం అయ్యాక ఒక పంటకు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్నారని, ఇప్పుడు సన్నాలు అని చెప్పి, వాటిని కూడా కొనుగోలు చేయడంలేదని విమర్శించారు.స్పెషల్ పోలీసులను సస్పెండ్, డిస్మిస్ చేయడం తగదని.. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, దీంతో ఆర్థికాభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదికను ఎక్స్‌వేదికగా పోస్ట్ చేస్తూ.. కాంగ్రెస్ పాలనలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గాయని తెలిపారు.

## జగన్ కు విజయమ్మ భారీ షాక్-ఆస్తులు పంచనేలేదు- నేనే సాక్షినంటూ బహిరంగలేఖ..!




**అమరావతి / శాసనసభ :** ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్, పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఆస్తుల యుద్ధంపై వారి తల్లి వైఎస్ విజయమ్మ ఇవాళ స్పందించారు. రాజశేఖర్ రెడ్డి గారు ప్రేమించే ప్రతి హృదయానికి, ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికీ మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్థన అంటూ ఆమె లేఖ ప్రారంభించారు.తాజా సంఘటనలు చూస్తుంటే మనసుకి చాలా చాలా బాధేస్తుందన్నారు. పెద్దలంటారు.. ఇంటి గుట్టు వ్యాధి రట్టు.. తెరిచిన పుస్తకం అని రాజశేఖర్ రెడ్డి గారు ఎప్పుడు అనేవారని, అయితే ఇలా కాదని, చెప్పాలంటే రాజశేఖర్ రెడ్డి గారు, తాను, పిల్లలు చాలా సంతోషంగా ఉండేవాళ్ళమని విజయమ్మ గుర్తు చేసుకున్నారు. తన కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావడం లేదని, తాను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా, జరగకూడనివి అన్ని తన కళ్ళముందే జరిగి పోతున్నాయని విజయమ్మ తెలిపారు.తమ కుటుంబం గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు మాట్లాడుతున్నారని, అబద్దాల పరంపర కొనసాగుతుందని విజయమ్మ తెలిపారు. తెలిసి కొంత తెలియకుండా కొంత మాట్లాడుతున్నారని, ఎంతగానో అవి దావాలనంగా ఎక్కడెక్కడికో పోతున్నాయని తెలిపారు. ఇవి కంటిన్యూ అవ్వకూడదని, తన పిల్లలిద్దరికీ కాదు, చెప్పాలంటే ఇది రాష్ట్రానికి కూడా మంచిది కాదన్నారు. త్నా ఈ విషయంగా రాకూడదని అనుకున్నానని, అయినా రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.తమ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడే వారందరినీ ఒకటి అడుగుతున్నానని, ఈ కుటుంబాన్ని ప్రేమించిన వారు మీరు. మా జీవితంలో మీరందరూ భాగమే అనుకుంటున్నాను. ఇది రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబం. రాజశేఖర్ రెడ్డి గారికి మేము ఎంతో.. మీరు కూడా అంతే అని విజయమ్మ తెలిపారు. ఆయన మమ్మల్ని ఎలా ప్రేమించారో, మిమ్మల్ని అంతగానే ప్రేమించారన్నారు. మీరు కూడా అంతకంటే ఎక్కువగా మా కుటుంబాన్ని ప్రేమించారన్నారు.అంతెందుకు.. రాజశేఖర్ రెడ్డి గారు మన మధ్యనుంచి వెళ్ళిపోయాక నా పిల్లలను, ఆయన ఉన్నప్పటి కంటే ఎక్కువగా ప్రేమించి, ఆదరించి అక్కున చేర్చుకున్నారని విజయమ్మ తెలిపారు. అది తాను ఎన్నటికీ మరిచి పోలేనన్నారు. అందుకు తన జన్మంతా మీకు రుణపడి ఉంటానన్నారు. దయచేసి కుటుంబం గురించి, తన పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడవద్దని కోరుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా లో కల్పిత కథలు రాయవద్దన్నారు. దూషణలు చేయవద్దన్నారు.ఈ కుటుంబం మీద నిజమైన ప్రేమ ఉంటే.. ఇంతకంటే ఎక్కువ మాట్లాడవద్దని విజయమ్మ కోరారు.వాళ్ళు ఇద్దరు సమాధాన పడతారని, మీరెవరు రెచ్చ గొట్టవద్దని మనవి చేశారు. తాను నమ్మిన దేవుడు యేసయ్య అని, సమాధాన కర్త అని, తన బిడ్డల సమస్యలకు పరిష్కారం ఇస్తాడని తన నమ్మకం అని విజయమ్మ తెలిపారు. ఇటీవల వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయి రెడ్డి ఇతరులు మాట్లాడుతున్నది వాళ్ళు ప్రేమించే వైఎస్సార్ గురించి అని మరిచి.. తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అని స్పృహ లేకుండా ఎన్నో అసత్యాలు చెప్పారన్నారు.వైఎస్సార్ బ్రతికి ఉండగానే ఆస్తులు పంచేశారని అన్నారని, ఇది అవాస్తవం అన్నారు. వైఎస్సార్ పిల్లలు ఇద్దరు పెరుగుతున్న రోజుల నుండి, కొన్ని ఆస్తులు పాప పేరు మీద.. అలాగే కొన్ని ఆస్తులు జగన్ పేరు మీద పెట్టారు. అది ఆస్తులు పంచడం ముమ్మాటికీ కాదన్నారు. వైఎస్ బ్రతికి ఉండగనే షర్మిలకు ఆస్తులు ఇచ్చేశారు అని లిస్ట్ చదివారని, అలాగే జగన్ పేరు మీద పెట్టిన ఆస్తుల లిస్ట్ చదివి ఉండాల్సిందన్నారు. వైఎస్సార్ చేసింది పంపకం కాదని, కొన్ని ఆస్తులు ఇద్దరు బిడ్డల పేరు మీద పెట్టారు అంతే అన్నారు.విజయసాయి రెడ్డి ఆడిటర్ గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్ని తెలుసన్నారు. వైవి సుబ్బారెడ్డి ఈ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారని, అయినా మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధ కలిగించిందన్నారు. అబద్దాల పరంపర కొనసాగకుండా ఉండటానికి సూటిగా నిజం చెప్తున్నట్లు తెలిపారు..

## తెలంగాణ టీపీసీసీ లో సోషల్ మీడియా సెక్రటరీ గ జంగా శ్రీనివాస్ నీయమకం




**శాసనసభ / హైదరాబాద్** తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ మారింత పుంజుకునే క్రమం లో పార్టీ సోషల్ మీడియా ని మారింతగా యాక్టివ్ చేయడనికి ప్రధానమైన సోషల్ మీడియా విభాగం లో అత్యంత ముఖ్యమైన సెక్రటరీ లను ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.పార్టీ కి విధేయుడైన జంగా శ్రీనివాస్ కి సోషల్ మీడియా సెక్రటరీ గా నియమించినట్లు TPCC నియామక పత్రం ను ఈరోజు విడుదల చేసింది. జంగా శ్రీనివాస్ పార్టీ సేవాలను గుర్తు చేసి పార్టీ సరైనా సమయంలో అతని సేవలు వాడుకుంటామని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసి భవిష్యత్ లో జంగా శ్రీనివాసులు మరిన్నీ ఉన్నత పదవులు పొందాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయలని పలువూరు నాయకులు అభినందించారు. తానపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన పదవీని ఉపయోగించి పార్టీ భలోపేతానికి కృచ్చి చేస్తానని మరియు నాపై నమ్మకం ఉంచిన సీఎం రేవంత్ రెడ్డికి మరియూ పీసీసీ అధ్యక్షుడికి జంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

( మొదటి పేజీ తరువాయి )

## కాంగ్రెస్ పార్టీపై ఎన్నికల సంఘం ఆగ్రహం

ప్రధానంగా హర్యానా ఎన్నికల ఫలితాలు వెలువడిన అక్టోబర్ 8న అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌డేట్స్ దాదాపు 2 గంటలపాటు చాలా నెమ్మదించాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్టు పేర్కొంది. హర్యానా ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగలేదని, ప్రతీ చర్య కూడా కాంగ్రెస్ అభ్యర్థులు లేదా ఏజెంట్ల పర్యవేక్షణలోనే జరిగినట్టు పేర్కొంది. ఈ మేరకు మంగళవారం మొత్తం 1,600 పేజీలతో కూడిన అధికారిక ప్రతిస్పందనను విడుదల చేసింది.ఓట్లు వేసేటప్పుడు, కౌంటింగ్ సమయంలో నిరాధారమైన, సంచలనాత్మక ఫిర్యాదులు చేయడం మానుకోవాలని కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం హెచ్చరించింది. బాధ్యతా రహితమైన ఈ ఆరోపణలు ప్రజల్లో అశాంతి, అల్లకల్లోలాన్ని సృష్టిస్తాయని, గందరగోళానికి దారితీస్తాయని ఈసీ పేర్కొంది. అనవసరమైన ఈ తరహా ఫిర్యాదుల ధోరణిని అరికట్టడానికి దృఢమైన, కచ్చితమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌ను కోరింది. ఇక హర్యానా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కూడా కాంగ్రెస్ వాదనలను ఖండించారు.కాగా హర్యానా ఎన్నికల ఫలితాల్లో ఆరంభంలో భారీ లీడ్ సాధించినప్పటికీ ఆ తర్వాత బీజేపీ పుంజుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేసింది. అక్రమాలు జరిగాయంటూ అక్టోబరు 8-10 మధ్య, తిరిగి అక్టోబర్ 14న కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో విధానపరమైన అక్రమాల జరిగాయని పేర్కొన్నారు.

## రూ.కోటి విలువైన స్థలం కబ్జా.. సహకరించిన సబ్‌రిజిస్ట్రార్ జ్యోతి అరెస్ట్

**ఏం జరిగిందంటే?** ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకట్రాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ.3.50 లక్షలు చెల్లించి నకిలీ పత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతిచెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్ గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారిణి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. స్థలం యజమాని లెండ్యాల సురేశ్ ఫిర్యాదుతో స్థలం కబ్జా బాగోతం బయటికొచ్చింది. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

## రేవంత్ రెడ్డిని క్షమించమని దేవుడిని వేడుకుంటే... కేసులు పెట్టారు: హరీశ్ రావు

ప్రజలను మోసం చేసినందుకు ఆయన పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదని... ఎగవేతల రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి పది నెలలైనా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించినందుకు తనపై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. "బిడ్డా రేవంత్ రెడ్డీ.. నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలయ్యే దాకా ఎగవేతల రేవంత్ రెడ్డి అనే పిలుస్తాను. బేగంబజార్‌లోనే కాదు... ఏ బజార్‌లో కేసులు పెట్టుకుంటావో పెట్టుకో" అన్నారు.మూసీ పేరిట రూ.1.50 లక్షల కోట్లు అంటున్నారని, కానీ రైతుబంధు మాత్రం ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట కేసీఆర్ రూ.1.50 లక్షల కోట్లు రైతులకు ఇచ్చాడన్నారు. కానీ రేవంత్ రెడ్డి హామీల పేరుతో మోసం చేశారని ధ్వజమెత్తారు. పోలీసులు కూడా అక్రమ కేసులు పెడుతూ అతిగా వ్యవహరిస్తున్నారని... వారి పేర్లు డైరీలో రాసి పెడుతున్నామని హెచ్చరించారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది... సంబరాలు చేయండి: కేటీఆర్

తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్లు భారం పడకుండా ఆపగలిగామని, ఇందుకు విజయసూచికగా సంబరాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రతిపక్షం వాదన విని ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మకమన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి ప్రజలపై భారం వేయాలని ప్రభుత్వం చూసిందని, ప్రధాన ప్రతిపక్షంగా మనం అడ్డుకున్నామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతో ఈఆర్సీని ఒప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్‌ని పొలిటికల్‌గా ఫినిష్ చేస్తా - రేవంత్ రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం మీడియాతో కాసేపు చిట్ చాట్ చేసిన రేవంత్ రెడ్డి, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై మండిపడ్డారు.కేసీఆర్ అవుడేట్ మెడిసిన్ అని ఆయన గురించి మాట్లాడటం వ్యర్థం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సంవత్సరం కూడా తిరక్కుండానే కేసీఆర్‌ను ఫామ్ హౌజ్ నాలుగు గోడలకు పరిమితం చేశానని అన్నారు. కేసీఆర్ ఉనికి లేకుండా చేయడమే తన అభిమతమని, ఆ పని జరిగి తీరుందని ఆయన తెలిపారు.నా కారణంగానే కేసీఆర్ బయటకు రాకుండా ఫామ్ హౌజ్‌కు పరిమతమయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలో కేటీఆర్‌కు సైతం రాజకీయ ఉనికి లేకుండా చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్‌ని కంట్రోల్ చేయడానికి కొడుకు కేటీఆర్‌ను వాడానని, అదేవిధంగా బావ( హరీష్ రావు)ను వాడుకుని బామ్మర్ది (కేటీఆర్)ని పొలిటికల్‌గా ఫినిష్ చేస్తానని అన్నారు. ఆ తర్వాత హరీశ్‌రావును ఎలా డీల్ చేయాలో తనకు తెలుసన్నారు. పదేండ్ల కాలంలో కార్పొరేట్ కంపెనీల నుంచి భారీ స్థాయిలో డబ్బులు దిగమించిన కేసీఆర్ ఫ్యామిలీ ప్రజాధనాన్ని సైతం దుర్వినియోగం చేసిందని, విపరీతమైన అవినీతికి పాల్పడిందన్నారు.ఇప్పటికే ఆ ఫ్యామిలీ అవినీతిపై దర్యాప్తు జరుగుతున్నదని గుర్తుచేశారు. ఇక కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌజ్‌లో జరిగిన రేవ్ పార్టీ గురించి కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. మాకు దీపావళి పండుగ అంటే చిచ్చు బుడ్లు... లక్ష్మీ దేవికి పూజ చేయడం మాత్రమే తెలుసు... కానీ కేటీఆర్ ఫ్యామిలీ, బంధువులు మాత్రం దీపావళి దావత్‌ను సారా బుడ్లతో చేసుకుంటారేమో.... అని వ్యాఖ్యానించారు. దీపావళి దావత్ అలా చేస్తారనే సంగతి తమకు తెలియదన్నారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల నిజంగా ఏ తప్పు చేయకపోతే ఎందుకు పారిపోయారని ఆయన ప్రశ్నించారు.తప్పు చేయడనప్పుడు ముందస్తు బెయిల్ ఎందుకు అడుగుతున్నారని కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇంటి ఫంక్షన్ అని చెబుతున్నారని, అలాంటి చోట క్యాసినో కాయిన్లు, విదేశీ మద్యం బాటిళ్ళు పరిమితికి మించి ఎందుకు దొరికాయని ప్రశ్నించారు. మూసీపై వెనకడుగు వేసే ప్రసక్తి లేదని .. ఎవరు అడ్డుకున్న మూసి పునరుజ్జీవం చేసి తీరుతామని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. మొదటి ఫేస్ 21 కిలో మీటర్ల వరకు అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సంక్షేమమే ప్రధాన ధ్యేయం



**శాసనసభ / యాదాద్రి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎం.హనుమంత్‌రావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే..జిల్లాను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం ఛాలెంజ్ గా పనిచేస్తోంది. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తాం.ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని, పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది, ఈ సంక్షే మ ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా చూస్తాం. ప్రజలనుంచి వచ్చే ప్రతీ అర్జీని కూడా పరిశీలిం చి, క్షేత్రస్థాయిలో ఆ సమస్యలు వెంటనే పరిష్కరి స్తాం. జిల్లాలోని ప్రజలందరికీ మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్యనందించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటాం. జిల్లావ్యాప్తంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పనపై సంబంధిత శాఖలతో సమీక్షించి, ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ప్రాధాన్యతగల సంక్షేమ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పక్కాగా అమలు అయ్యేలా చేస్తాం.పథకాల అమలు తీరుపై తనిఖీలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు అమలు తీరుపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నాం. ప్రభుత్వం త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 3500 నుంచి 4వేల ఇళ్లను మంజూరు చేయనుంది. వీటన్నింటిని అర్హులకు అందేలా కృషి చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైకు అందేలా చూస్తాం. జిల్లాలో సాగునీటి రిజర్వాయర్లు, కాల్వల పునరుద్ధరణ, మూసీ నది పునరుజ్జీవం వంటి అంశాలపై అధ్యయనం చేస్తాం. ప్రభుత్వం ప్రాధాన్యక్రమంలో నిధులు కేటాయిస్తుంది. ఆ మేరకు పనులు పూర్తయ్యేలా తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తాం.సర్వేకు సన్నద్ధం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే)కు జిల్లాయంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈసర్వేలో ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తాం. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల గుర్తించి, వారికి శిక్షణ అందిస్తున్నాం. గ్రామ, మండల, జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయనున్నాం.ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేకశ్రద్ధ రైతులు పండించిన ధాన్యాన్ని మద్దత .ధరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన కేంద్రాల్లోనే విక్రయించాలి. ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. జిల్లాలో ఇప్పటికే చాలా వరకు సేకరణ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. మిగతా వాటిని కూడా ధాన్యం రాకను బట్టి ఏర్పాటు చేస్తాం. రైతులు ధాన్యం అరబెట్టి, 17శాతం తేమతో కేంద్రాల్లో విక్రయించాలి. జిల్లావ్యాప్తంగా దాదాపు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు.

# విద్యుత్ చార్జీలపై దీపావళి పండుగ వేళ శుభవార్త!



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో దీపావళి పండుగకు ముందే తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు శుభవార్త చెప్పింది. విద్యుత్ చార్జీల పెంపు త్వరలో జరగబోతుందని ప్రతిఒక్కరు ఆందోళనతో ఉన్నవేళ పండుగకు గుడ్ న్యూస్ చెప్పింది.ఏ కేటగిరీలోని విద్యుత్ చార్జీల పెంపు లేదని ఈఆర్సి చైర్మన్ శ్రీ రంగారావు వెల్లడించారు. సామాన్యులకు కాస్త ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే కొన్ని అంశాలలో తీసుకున్న నిర్ణయంతో కొన్ని వర్గాలపై కాస్త భారం పడనుంది.వినియోగదారులకు భారీ ఉరటడిస్కంల ప్రతిపాదనలను సోమవారం ఇ ఆర్ సి తిరస్కరించడంతో వినియోగదారులకు భారీ ఉరట లభించింది. మొత్తం ఎనిమిది వందల యూనిట్లు దాటితే ఫిక్స్ చార్జీలు ₹10 నుంచి 50 రూపాయలకు పెంచాలని డిస్కమ్ ల ప్రతిపాదనలను కమిషన్ ఆమోదించలేదు. ఈరోజు ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగా రావు మీడియాతో మాట్లాడుతూ మొత్తం ఎనిమిది పిటిషన్ల పైన కమిషన్ తన అభిప్రాయాలను వెల్లడించిందని పేర్కొన్నారు.విద్యుత్ చార్జీలు ఏ కేటగిరీలోనూ పెంచడం లేదన్న ఈఆర్సీ చైర్మన్ అన్ని పిటిషన్ల పైన ఎటువంటి లాప్స్ లేకుండా నిర్ణయం వెల్లడించాలని నిర్ణయించిందని తెలిపారు. మొత్తం అన్ని పిటిషన్లపై 40 రోజుల తక్కువ సమయంలోనే నిర్ణయం వెల్లడి చేస్తున్నామని పేర్కొన్న ఆయన విద్యుత్ చార్జీలు ఏ కేటగిరీలోనూ పెంచడం లేదని తెలిపారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.స్థిరచార్జీలు ₹10 గా ఉంటుందని వెల్లడి విద్యుత్ చార్జీలు పెంపు లేదని పేర్కొని స్థిరచార్జీలు ₹10 గా ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇక పౌల్ట్రీ ఫార్మ్, గోట్ ఫాం లపై విద్యుత్ చార్జీల పెంపు100 రూపాయలు పెంచాలన్న ప్రతిపాదనను కమిషన్ ఆమోదించలేదని తెలిపారు. హెచ్ టి కేటగిరీలో ప్రతిపాదనలు తిరస్కరించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే 132 కే వి, 133 కెవి, 11 కెవి లలో చార్జీలు ఉంటాయని వెల్లడించారు.నాన్ పీక్ అవర్ లో రూపాయి నుంచి రూపాయి 50 పైసలు పెంచనున్నట్టు వెల్లడి టైం ఆఫ్ డే లో పీక్ అవర్ లో ఎటువంటి మార్పు లేదని, రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నాన్ పీక్ అవర్ లో రూపాయి నుంచి రూపాయి 50 పైసలు పెంచనున్నట్టు శ్రీ రంగారావు వెల్లడించారు. గృహ వినియోగదారులకు మినిమం చార్జీలు తొలగించామని, గ్రిడ్జ్ సపోర్ట్ చార్జీలు కమిషన్ ఆమోదించిందని పేర్కొన్నారు శ్రీ రంగారావు.లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 250 ఫిక్స్ చార్జీల పెంపు ఇక బస్సు, రైల్వే కి సంబంధించిన వాటిని కూడా పెంచలేదని, లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 250 ఫిక్స్ చార్జీలను పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. చేనేత హెచ్పీ టెన్ నుంచి హెచ్ పి 20 కి పెంచనున్నట్టు, డొమెస్టిక్ కేటగిరి 1 హార్టికల్చర్ వంటి వాటిని 15 hp నుండి 20 హెచ్ పి కి పెంచనున్నామని తెలిపారు. ఇక ఈ చార్జీలు సవరింపుతో వినియోగదారులపై ఐదు నెల కాలానికి 30 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు.

# స్టెంట్ల పరిశ్రమను వర్చువల్‌గా ప్రారంభించిన మోదీ

- **బీబీనగర్ ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలు కూడా..**
- **ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు**
- **వైద్య పరికరాల ఉత్పత్తుల్లో రాష్ట్రాన్ని అగ్రగామి చేద్దాం**
- **ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**




**పటాన్‌చెరు, బీబీనగర్, అక్టోబరు 29 శాసనసభ :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్కులోని ఎస్‌ఎంటీ గుండె స్టెంట్ల పరిశ్రమను, యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌లోని డ్రోన్ సేవలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్ పీఎం జన్ ఆరోగ్య యోజనలో భాగంగా ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి, ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం న్యూఢిల్లీలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ఈ మేరకు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ డ్రోన్ల సేవలు వైద్యరంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులకు నిదర్శనంగా పేర్కొన్నారు.స్టెంట్ల పరిశ్రమ ప్రారంభోత్స వ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దామోదర మాట్లాడుతూ.. ఆయుర్వేదం, హోమియోపతి వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. దేశీయంగా వైద్య పరికరాల ఉత్పత్తుల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుదామని, దిగుమతులను తగ్గిస్తే వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతాయని చెప్పారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మంత్రి శ్రీదర్ బాబు మాట్లాడుతూ.. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటైన ఎస్‌ఎంటీ స్టెంట్ల తయారీ కేంద్రంతో రాష్ట్ర వాసులకు గుండెలో అమర్చే స్టంట్లు తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇక్కడ తయారైన స్టెంట్లు ఇప్పటికే వివిధ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయని, త్వరలో విదేశాలకూ సరఫరా అవుతాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాగా భువనగిరి నుంచి 60కిలోమీటర్ల దూరం వరకు డ్రోన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. మారుమూల గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఎయిమ్స్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) సంస్థతో కలిసి డ్రోన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలలో నమూనాలను సేకరించి అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రిలోని పరీక్షా కేంద్రానికి తరలించి పరీక్ష చేయించేందుకు డ్రోన్లను వినియోగించనున్నట్లు తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు కింద బీబీనగర్ మండలం కొండమడుగు, భువనగిరి మండలం బొల్లేపల్లితో పాటు బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ప్రయోగాత్మకంగా అప్పటికప్పుడు ఇక్కడి పీహెచ్‌సీలో సేకరించిన నమూనాలను డ్రోన్ల ద్వారా అరగంటలో జిల్లా ఆసుపత్రిలోని ల్యాబ్‌కు పంపి పరీక్షలు చేయించారు. ప్రస్తుతం రెండు డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, ఒకటి ఎనిమిది కిలోల బరువు, ఐదు కిలోల బరువును మోసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు. 60కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయగలవన్నారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి నుంచి 60కిలోమీటర్ల దూరంలోని గ్రామాలకు డ్రోన్ సేవలు కొనసాగిస్తామన్నారు.

# పెద్దపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ కొనుగోళ్లు ప్రారంభం



**పెద్దపల్లి, శాసనసభ / :** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళ వారం ఈ-నామ్ ద్వారా పత్తి కొనుగోళ్లను ఆరంభించారు. ఇప్పటి వరకు వ్యాపారులు నేరుగా రైతుల కుప్పల వద్దకు వచ్చి వేలంపాటలు నిర్వహించి ధరలు నిర్ణయించగా, ఇప్పుడు ఆన్‌లైన్ ద్వారా ధరలను నిర్ణయిస్తున్నారు.ఈ-నామ్ కొను గోళ్లు ప్రారంభం అవుతున్నాయనే సమాచారంతో రైతులు పెద్ద ఎత్తున మార్కెట్‌కు పత్తిని తీసుకవచ్చారు. 332 మంది రైతులు 1052సంచుల్లో 1157.20 క్వింటాళ్ల పత్తి ని తీసుకవచ్చారు. క్వింటాలు పత్తికి అత్యధికంగా 6,650 రూపాయలు, అత్యల్పంగా 5,811 రూపాయల ధర పలికింది. మోడల్ ధర 6,411 ఉంది.6 వేల రూపాయల వరకు 53మంది రైతుల నుంచి 176క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేయ గా, 6001 నుంచి 6,500 రూపాయల వరకు 228 మంది రైతుల నుంచి 767.80 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. 6501 నుంచి 7వేల రూపాయలలోపు 194 మంది రైతుల నుంచి 213.40 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. మద్దతు ధరకం టే తక్కువ ధరకే వ్యాపారులు పత్తిని కొనుగోలు చేస్తుండడంతో రైతులు తమకు గిట్టుబాటు ఏమోగానీ, మద్దతు ధరలు కూడా దక్కడం లేదని రైతులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. పత్తిలో తేమ శాతంనిర్ణీత ప్రమాణాలకు మించి 20 శాతం వరకు ఉండడంతో ధర తక్కువ పెడుతున్నారని, పత్తి తెంపిన తర్వాత ఆరబెట్టి మార్కెట్ కు తీసుకరావాలని, తేమ 8శాతానికి మించకుండా ఉండేలా చూసుకోవాలని మా ర్కెట్ కమిటీ ప్రథమ శ్రేణి కార్యదర్శి దేవరాజ్ ప్రథ్వీరాజ్ రైతులకు సూచించారు.

# కొనుగోలుకు ముందే పేలుతున్న టపాసులు



**శాసనసభ / కరీంనగర్ కల్చరల్ :** జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో మంగళవారం దీపావళి టపాసులు, పూజా ద్రవ్యాల కొనుగోళ్ల సందడి నెలకొంది.మార్క్‌ఫెడ్ గ్రౌండ్, అంబేద్కర్ స్టేడియం, పద్మనగర్, ప్రకాశంగంజ్, నగర శివారు ప్రాంతాల్లో టపాసుల అమ్మకాలు జరుగుతున్నాయి. నెలలో చివరి రోజులు కావడంతో మంగళవారం రాత్రికి అమ్మకాలు మందకొడిగానే సాగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు పేలుతున్నా కొనక తప్పడం లేదని వినియోగదారులు అంటున్నారు. టపాసుల ధర కిలోకు 550 నుంచి 700 వరకు రూపాయల వరకు పలుకుతుంది.విడిగా అన్ని రకాలు కలిపి కొంటే తక్కువలో తక్కువ 2,500 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. వినియోగదారులు తాహతుకు తగ్గట్లుగా కొనుగోలు చేస్తున్నారు. థౌజండ్ వాలా, ఫైథౌజండ్ వాలా సింగిల్, డబుల్ షాట్స్, రాకెట్స్, తారాజువ్వలు, సైరన్ టపాసులు, ఉల్లిగడ్డ, లక్ష్మీబాంబులకు గిరాకీ పెరిగింది. ఖర్చులు, రవాణా చార్జీలు పెరగడంతో ధరలు పెంచక తప్పడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. పూజాద్రవ్యాల సామాగ్రికి గిరాకీ పెరిగింది. పూలు, పండ్లు, పూజలకు, నోములకు కావాల్సిన వస్తువుల కొనుగోళ్లు బాగానే సాగుతున్నాయి. గుమ్మడికాయ 80 నుంచి 150 వరకు, పూలు మూరకు 25 చొప్పున అమ్ముతుండగా విడిపూలు విభిన్న రకాలను బట్టి 30 నుంచి 60 రూపాయల వరకు అమ్ముతున్నారు. బంతి, చేమంతి పూలను కుప్పలుగా పోసి అమ్ముతున్నారు.100 గ్రాములకు 50 రూపాయల నుంచి 70 వరకు పలుకుతున్నాయి. పూజలకు అమ్మకందారులు వేటికవే ప్యాక్‌చేసి అమ్ముతున్నారు. ఒక్కో ప్యాక్ ఆయా పూజకు సంబంధించి 1,500 రూపాయల నుంచి రెండు వేల రూపాయల వరకు అమ్ముతున్నారు. ఆయాచోట్ల రకరకాల ప్రమిదలతోపాటు వత్తులు, నూనె అమ్మడంతో అన్నీ ఒకే చోట కొనుగోలు చేస్తున్నారు. దీపపు ప్రమిదలు, టపాసులు, పూజాసామాగ్రి అమ్మకాలతో మార్కెట్‌లో సందడి నెలకొంది.

# ఓటరు ముసాయిదా విడుదల
# జిల్లాలో ఓటర్లు 36,52,446

**-నవంబరు 28 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**-మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం**

**-2025, జనవరి 6న తుది జాబితా విడుదల**

ముసాయిదా వివరాలు

| | |
|---|---|
| నియోజకవర్గాలు | 08 |
| పోలింగ్ స్టేషన్లు | 3,501 |
| పురుష ఓటర్లు | 18,79,130 |
| మహిళలు | 17,72,885 |
| ఇతరులు | 431 |
| మొత్తం | 36,52,446 |



**రంగారెడ్డి అర్బన్, శాసనసభ :** జిల్లా వ్యాప్తంగా 2025 ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం ప్రచురించారు. నూతన ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ వరకు బీఎల్వోలు ఇంటింటా సర్వే నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టేందుకు వీలుగా మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించగా, 2025, జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 3,501 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 36,52,446 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.

### అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలో

జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలోనే ఉన్నారు. ఈ నియోజకవర్గంలలో మొత్తం 7,64,379 ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,03,444 మంది పురుషులు, 3,60,792 మంది మహిళలు ఉన్నారు. అలాగే 143 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,41,143 మంది ఓటర్లు ఉన్నారు.

### నవంబరు 28 వరకు అభ్యంతరాల స్వీకరణ

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై నవంబరు 28వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 2025, జనవరి ఒకటో తేదీ నాటికి 18వ ఏళ్ల వయస్సు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసేందుకు నవంబరు 9, 10 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో సైతం ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అంతే కాకుండా ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, మార్పులు, చేర్పులు, మృతుల పేర్ల తొలగింపు, పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గాల మార్పు చేసుకోవాలనుకునే వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నారు. డిసెంబరు 6వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.

శాసనసభ

బుధవారం 30 అక్టోబర్ - 2024

## సూపర్ హిట్ సిరీస్... ఇప్పుడు సినిమాగా




భాషతో సంబంధం లేకుండా ఓటీటీలో విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న వెబ్‌సిరీస్ 'మీర్జాపూర్'. ఇప్పటికే మూడు సీజన్లుగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, దివ్యేందు, అలీ ఫజల్ కీలక పాత్రలు పోషించారు.

రాజకీయాలు, నమ్మక ద్రోహం, ద్వేషం లాంటి అంశాలతో తీర్చిదిద్దిన ఈ క్రైమ్ థ్రిల్లర్.. ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. తాజాగా ఈ సిరీస్ 'మీర్జాపూర్ ది ఫిల్మ్' అనే పేరుతో సినిమాగా రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ..ఇన్‌స్టా వేదికగా తఓ వీడియోను పంచుకున్నారు నిర్మాత ఫర్హాన్ అక్తర్. గుర్మీత్‌సింగ్ దర్శకుడు. ఈ చిత్రంలో కాలీన్ భయ్యా పాత్రలో పంకజ్ త్రిపాఠి, గుడ్డుగా అలీ ఫజల్, మున్నాగా దివ్యేందు కనిపించనున్నారు.

**10 ప్రేమకథలు..ఒకటే లక్ష్యం**

దర్శకుడు మనోహర్ చిమ్మని తెరకెక్కిస్తున్న చిత్రం 'యో! 10ప్రేమకథలు'. ఈతరం యువతీయువకుల ఆలోచనలు, జీవనశైలి చుట్టూ అల్లిన పది ప్రేమకథల ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. మనూటైమ్ మూవీ మిషన్, పీసీ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. సోమవారం ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. దర్శకులు వీరశంకర్, చంద్రమహేశ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు మనోహర్ మాట్లాడుతూ.. "యో అనే మాట యువతకు ప్రతీక. ఇందులో పది ప్రేమకథలుంటాయి. ఒక్కో ప్రేమకథ ఒక్కో జానర్‌లో ఉంటుంది. ఈ కథలన్నింటికీ ఒకటే లక్ష్యం. అదే ఈ సినిమాను యువతకు కనెక్ట్ చేస్తుంది" అని అన్నారు. కార్యక్రమంలో దర్శకురాలు ప్రియదర్శిని, బాబ్జీ పాల్గొన్నారు.

**ఒగ్గు కళ నేపథ్యంలో 'బ్రహ్మాండ'**

గ్రామీణ ప్రజల్ని ఇప్పటికీ అలరిస్తున్న ఒగ్గుకళ నేపథ్యంలో 'బ్రహ్మాండ' సినిమాని రూపొందించడం అభినందనీయం అన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. గ్రామీణ కళలు అంతరించి పోతున్న ఈ దశలో ఇలాంటి సినిమాలు రావడం ఎంతో అవసరం అన్నారు. ఆయన సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో 'బ్రహ్మాండ' టీజర్‌ని విడుదల చేశారు. బన్నీ రాజు కథానాయకుడిగా ఒగ్గు కళాకారుల జీవితాల నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. రాంబాబు దర్శకత్వం వహించారు. దాసరి సురేశ్ నిర్మాత.

## 20 ఏళ్ల తర్వాత రోలెక్స్ కోసం..ఆసక్తికర విషయాన్ని పంచుకున్న సూర్య




వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుని అటు తమిళ, ఇటు తెలుగు ప్రేక్షకులను అలరించే కథానాయకుడు సూర్య . లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కమల్‌హాసన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'విక్రమ్' .2022లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. సినిమా మొత్తం ఒకెత్తయితే, ఇందులో చివరి 20 నిమిషాలు మరొకెత్తు. డ్రగ్స్ మాఫియాను శాసించే రోలెక్స్ పాత్రలో సూర్య కనిపించింది కొద్దిసేపే అయినా, థియేటర్ మొత్తం దద్దరిల్లిపోయింది. ప్రేక్షకుడు ఓ సరికొత్త అనుభూతితో బయటకు వచ్చాడు. తాజాగా సూర్య నటించిన 'కంగువా' ప్రమోషన్స్‌లో భాగంగా రోలెక్స్ పాత్ర గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.ధూమపానానికి 20ఏళ్లుగా దూరంగా ఉన్న సూర్య కేవలం రోలెక్స్ పాత్ర కోసం మళ్లీ సిగరెట్ కాల్చడం మొదలు పెట్టారు. 'తొలుత సిగరెట్ లేకుండా సన్నివేశాన్ని చేద్దామన్న ఆలోచన వచ్చింది. ప్రతినాయక ఛాయలున్న పాత్ర కావడంతో మరింత ఇంటెన్స్ కోసం సిగరెట్ కాల్చక తప్పలేదు. దర్శకుడు లోకేష్ కేవలం రోలెక్స్ పాత్ర గురించి ఓ ఐడియా చెప్పారంతే. ఆ సీన్ ఏంటి?పాత్ర ఎలా ఉంటుంది? అని వివరించారు. షూటింగ్ వెళ్లే ముందు నేను కనీసం రిహార్సల్స్ కూడా చేయలేదు. పైగా షూటింగ్ రోజు ఉదయం నేను చెప్పాల్సిన డైలాగ్స్‌ను పంపారు. అవి చదువుకుని సెట్‌కు వెళ్లిపోయాను. అప్పటికే సిద్ధంగా ఉన్న స్కెచెస్ ఆధారంగా మేకప్ ఆర్టిస్ట్ నన్ను రెడీ చేశారు. మధ్యాహ్నానికి నాకు సంబంధించిన షూట్ పూర్తయింది" అని చెప్పుకొచ్చారు.కమల్‌హాసన్‌కు అభిమాని అయిన సూర్య ఆయన ఎదుట నటించాలంటే కాస్త భయపడినట్లు చెప్పారు. తనకు సంబంధించిన సన్నివేశాలు తీసే సమయంలో కమల్‌హాసన్ సెట్‌కు వస్తారని చిత్ర బృందం చెప్పిందట. దీంతో దర్శకుడు లోకేశ్‌ను పిలిచి 'ఆయన వచ్చేలోపు నా సన్నివేశాలను పూర్తి చేసేయ్' అని కోరినట్లు సూర్య చెప్పుకొచ్చారు. లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా 'రోలెక్స్' పేరుతో ప్రత్యేకంగా ఒక మూవీ రానుంది. గతంలో సూర్య నటించిన మరో చిత్రంతో దానికి కనెక్షన్ ఉన్నట్లు ఇటీవల ప్రకటించారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా'కు శివ దర్శకుడు. నవంబరు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'తండేల్' అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు.. జనవరికి సిద్ధమే.. కానీ!



నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'తండేల్' . చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. సరికొత్త కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు.'షూటింగ్ దాదాపు పూర్తయింది. జనవరికి సిద్ధంగా ఉన్నాం. ఇంకా 10 రోజుల చిత్రీకరణ మాత్రమే ఉంది. సంక్రాంతికి రామ్‌చరణ్, వెంకటేశ్ సినిమాలు వస్తే.. ఈ సినిమా కొంచెం వాయిదా పడుతుంది. జనవరి 26న విడుదల చేద్దామంటే అది ఆదివారం కాబట్టి చేయలేకపోతున్నాం. సంక్రాంతి కంటే ముందు విడుదల చేయాలంటే సినిమా కంప్లీట్ కాదు. ఇక ఈ సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. కచ్చితంగా అందరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. దీంతో వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అల్లు అరవింద్ సమర్పిస్తున్న 'తండేల్' దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో తెరకెక్కుతోంది. నాగ చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇంతకుముందెప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్న సంగతి తెలిసిందే.



## చాలా విషయాల్లో నేనే ఫస్ట్

ఒక నటిగా నేనేం చేయగలననేది 'లక్కీ భాస్కర్' సినిమాతో ఈ ప్రపంచానికి తెలుస్తుందని... ప్రతి ఒక్కరూ తమని తాము చూసుకునే చిత్రమిదని చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి.దక్షిణాది భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ని పరుగులు పెట్టిస్తున్న కథానాయిక ఈమె. దుల్కర్ సల్మాన్‌కి జోడీగా 'లక్కీ భాస్కర్'లో నటించింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం దీపావళి సందర్భంగా ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా మీనాక్షి సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది."నన్ను నేను సవాల్ చేసుకుంటూ... విభిన్నమైన పాత్రల్ని భుజానికెత్తుకుంటూ... నటిగా మరింత ఎదిగే అవకాశం నాకు లభిస్తోంది. చిన్న వయసులోనే ఇంత వైవిధ్యమైన ప్రయాణం సాగిస్తుండడం ఎంతో తృప్తినిస్తోంది. దర్శకుడు వెంకీ అట్లూరి ఈ కథ చెప్పగానే ఇందులోని భావోద్వేగాలు నా మనసుని హత్తుకున్నాయి. బ్యాంకింగ్ రంగం నేపథ్యంలో కొన్ని సిరీస్‌లు వచ్చాయి. కానీ ఆ నేపథ్యాన్ని కుటుంబ భావోద్వేగాలతో ముడిపెడుతూ వెంకీ ఈ కథని మలిచిన విధానం నాకు చాలా నచ్చింది. నేను పోషించిన సుమతి పాత్ర కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంది. 'గుంటూరు కారం' తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కుటుంబంలో నేనొక భాగమైపోయా. ఆ సంస్థ నుంచి ఇలాంటి మరో అవకాశం రావడం ఎంతో తృప్తినిచ్చింది".

**అందుకే డబ్బున్నా.. మార్పేమీ ఉండదు**

"మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. మా నాన్న ఆర్మీ ఉద్యోగి. అమ్మ పదో తరగతి చదివిన ఓ గృహిణి. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామం మాది. మా ఊర్లో డాక్టర్ అయిన మొదటి అమ్మాయిని నేనే. నటిని అయిన అమ్మాయినీ నేనే. అలా చాలా విషయాల్లో నేనే ఫస్ట్. మా ఇంట్లో తొలి ప్రాధాన్యం చదువుకే. అలాంటి ఊరు, నేపథ్యం నుంచి వచ్చినదాన్ని కాబట్టి, డబ్బున్నా ఇప్పటికీ నా జీవితంలో పెద్ద మార్పేమీ ఉండదు. చాలా భారతీయ కుటుంబాలు ఇలాగే ఉంటాయి. ఆ నేపథ్యంలో సాగే ఈ కథ అలా అందరికీ కనెక్ట్ అవుతుంది. 'గుంటూరు కారం' సినిమాలో నా పాత్ర చాలా మందిని నిరాశపరిచింది. ఈ సినిమాతో వాళ్లందరినీ సంతృప్తి పరిచేలా ఉంటుంది నా పాత్ర".

**తల్లిగా నటించడమే సవాల్..**

"తన కుటుంబమే ప్రపంచంగా భావించే ఓ మధ్య తరగతి యువతి సుమతి. భాస్కర్‌తో కలిసి జీవించడమే తన ప్రాధాన్యం. అవసరానికి సరిపడా డబ్బుంటే చాలనుకునే యువతి. సంతోషంగా సాగిపోతున్న తన జీవితంపై డబ్బు ఎలాంటి ప్రభావం చూపించిందన్నది ఇందులో కీలకం. నేను తల్లి పాత్రలో నటించింది ఇందులోనే. అది నాకు సవాల్‌గానే అనిపించింది. ఆ భావోద్వేగాల్ని సరిగ్గా అర్థం చేసుకోవడం కోసం నా చిన్నప్పుడు మా అమ్మ ఎలా ఉండేవారో, ఆమెతో నేనెలా ఉండేదాన్నో ఊహించుకుంటూ పాత్రలో ఒదిగిపోయే ప్రయత్నం చేశా. యువ బృందం కలిసి చేసిన చిత్రమిది. నాకూ, దుల్కర్‌కీ తెలుగు మాతృభాష కాదు. అందుకే మేం ముందుగా ఈ కథని బాగా అర్థం చేసుకుని నటించడం కోసం ప్రత్యేకంగా సన్నద్ధమయ్యాం. అందుకు తగిన సమయం కూడా మాకు దొరికింది".

**అలాంటి అవకాశాలే వస్తున్నాయి**

"మంచి కథల్లోనూ, పాత్రల్లోనూ నటించడమే నా లక్ష్యం. నేనిలాంటి పాత్రల్లోనే కనిపిస్తాననే పరిమితులేమీ లేవు. అయినా ఒకే తరహా పాత్రల్లో కనిపిస్తే ప్రేక్షకులకూ నచ్చదు. అందుకే వైవిధ్యం ప్రదర్శిస్తున్నా. అలాంటి అవకాశాలూ నా తలుపు తడుతున్నాయి. రానున్న నెల రోజుల్లో నా సినిమాలు మూడు ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి.

## న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం.. సిరీస్ కైవసం



అహ్మదాబాద్: న్యూజిలాండ్ మహిళల జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. 2-1 తేడాతో చేజిక్కించుకుంది. సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత మహిళల జట్టు విజయం సాధించింది.ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. 233 పరుగుల లక్ష్యాన్ని కేవలం 44.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.స్మృతి మంధాన (100బీ 122 బంతుల్లో 10ఐ4) శతకంతో మెరిసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (59ి) అర్ధశతకం పూర్తి చేసుకొని నాటౌట్‌గా నిలిచింది. యాస్తికా భాటియా (35), రోడ్రిగ్స్ (22) కీలక ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో రోవ్ 2 వికెట్లు పడగొట్టగా, సూఫీ డివైన్, జోనస్ తలో వికెట్ తీశారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 49.5 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌటైంది. బ్రూక్ హల్లిడే (86బీ 96 బంతుల్లో 9ఐ4, 3ఐ6), ప్లిమ్మర్ (39) మినహా పెద్దగా ఎవరూ రాణించలేదు. గేజ్ (25), తహుహు (24) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3 వికెట్లు పడగొట్టగా ప్రియా మిశ్రా 2, రేణుక సింగ్, సైమా ఠాకూర్ తలో వికెట్ తీశారు.

## ఆరోజు అశ్విన్‌ని ఇబ్బంది పెట్టినందుకు నాకేమీ బాధ లేదు: ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్



2020-21లో ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా అద్భుత విజయాన్ని సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఇప్పటికీ అత్యుత్తమైన విజయాలలో ఒకటిగా నిలిచింది.విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా వంటి కీలక ఆటగాళ్లు వివిధ కారణాల వల్ల ముఖ్యమైన మ్యాచ్‌లకు దూరమయ్యారు. అడిలైడ్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో టీమ్‌ఇండియా 36 పరుగులకే ఆలౌటైంది. అయినప్పటికీ ఆ తర్వాత పుంజుకుని మిగితా మ్యాచ్‌లు గెలిచి 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయితే ఆ సిరీస్‌లోని మూడో టెస్ట్‌లో అశ్విన్‌ను స్లెడ్జింగ్ చేసినందుకు తానేమీ బాధ పడలేదని ఆసీస్ మాజీ కెప్టెన్ టిమ్ పైన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ వేదికగా జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో అశ్విన్ కీలక పాత్ర పోషించాడు. వెన్నునొప్పితో బాధ పడుతున్నప్పటికీ హనుమ విహారితో కలిసి 42.4 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో వారి కీలక భాగస్వామ్యం సిరీస్‌ని గెలవడంలో సహాయపడింది. అయితే దూకుడుగా ఆడుతున్న అశ్విన్‌ని ఆపాలని, అతడిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే స్టంప్స్ వెనక నుంచి స్లెడ్జింగ్ చేయడం ప్రారంభించాడు టిమ్. 'నేను నిన్ను గబ్బాకి చేర్చడానికి ఇంకా వేచి ఉండలేను. యాష్ నేను ఏం చెబుతున్నానో అర్థం అయిందా' అని పైన్ అనడం స్టంప్ మైక్‌లో వినిపించింది. అయితే అశ్విన్‌ను అలా స్లెడ్జింగ్ చేసినందుకు తానేమీ చింతించడం లేదని చెప్పాడు. 'అప్పటి వరకు అశ్విన్ తొలి రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. నేను భారత జట్టుతో మాట్లాడలేదు. అశ్విన్‌తో మాట్లాడాను. ఎందుకంటే ఆ మ్యాచ్‌లో అతడు మమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టాడు. అతడి దూకుడు ప్రదర్శనతో మాకు చిరాకు కలిగించాడు. బ్యాట్‌తోనే కాదు.. బంతితోనూ అదే ప్రదర్శన. ప్రతిసారీ నన్ను ఔట్ చేస్తున్నాడు. అది కూడా నాకు చికాకు కలిగించేదే. అందుకే అలా చేశా'అని ఓ పాడ్‌కాస్ట్‌లో వివరించాడు టిమ్ పైన్. కాగా టిమ్ వ్యాఖ్యలపై అశ్విన్ స్పందిస్తూ..'మేము మిమ్మల్ని భారత్‌కు తీసుకురావాలనుకుంటున్నాం. గబ్బాలో ఆడిందే మీ చివరి సిరీస్' అని సమాధానమిచ్చాడు. ఇదిలా ఉండగా, నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ జరగనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్స్ ఫైనల్‌లో అర్హత సాధించాలంటే టీమ్‌ఇండియా ఈ సిరీస్ గెలవాల్సి ఉంది.

## అప్పుడు విరాట్ కోహ్లీ ఇన్‌స్టాలో నన్ను బ్లాక్ చేశాడు: మ్యాక్స్‌వెల్



టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్.. ఐపీఎల్‌లో ఒకే జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) తరఫున ఆడుతున్న వీరిద్దరి మధ్య మంచి ఇప్పుడు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. అయితే, మ్యాక్స్‌వెల్ తాజాగా 'ది షోమ్యాన్' అనే పుస్తకాన్ని విడుదల చేశాడు. అందులో అతడు పంజాబ్ కింగ్స్‌కి కెప్టెన్‌గా ఉన్నప్పుడు జరిగిన వివాదం తర్వాత ఆర్సీబీలోకి రావడానికి విరాట్ ఎంతో మద్దతు ఇచ్చాడని వెల్లడించాడు. దాని కంటే ముందు వారి మధ్య జరిగిన ఓ సంఘటన వల్ల కోహ్లీ తనను ఇన్‌స్టాలో బ్లాక్ చేశాడని గుర్తు చేసుకున్నాడు.'నేను ఆర్సీబీకి వెళ్తున్నాని తెలిసినప్పుడు.. నన్ను జట్టులోకి స్వాగతించిన మొదటి వ్యక్తి విరాట్. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు శిక్షణా సమయంలో చాలా విషయాల గురించి మాట్లాడుకున్నాం. అదే సమయంలో ఇన్‌స్టాలో అతడిని ఫాలో అయ్యాను. అతడు తిరిగి నన్ను ఫాలో అవుతున్నాడా లేదా అనే విషయాన్ని అప్పుడు అంతగా పట్టించుకోలేదు. కానీ అతడికి సంబంధించిన పోస్ట్‌లేవీ సోషల్ మీడియాలో కనిపించట్లేదు.. ఎందుకో నాకు అర్థం కాలేదు. ఈ విషయంపై ఒకతను ప్రస్తావించి.. విరాట్ బ్లాక్ చేసి ఉంటాడు అని చెప్పాడు. ఆస్ట్రేలియా.. భారత్ పర్యటనకి వచ్చినప్పుడు విరాట్‌ని ఎగతాళి చేసినందుకే అతడు నన్ను బ్లాక్ చేశాడని ఆ తర్వాత తెలిసింది' అని ఆ పుస్తకంలో రాసుకున్నాడు మ్యాక్స్‌వెల్.ఇంతకి ఏం జరిగిందంటే.. బోర్డర్-గావస్కర్ సిరీస్ కోసం 2017లో ఆస్ట్రేలియా జట్టు.. భారత్‌లో పర్యటించింది. రాంచీలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తొలి రోజు ఫీల్డింగ్ చేస్తుండగా విరాట్ గాయపడ్డాడు. ఈ విషయం గురించి మ్యాక్స్‌వెల్ కోహ్లీని ఎగతాళి చేశాడు. 'ఆ తర్వాత ఒకసారి కోహ్లీ దగ్గరికి వెళ్లి.. నన్ను ఇన్‌స్టాలో బ్లాక్ చేశావా అని అడిగా. విరాట్ స్పందిస్తూ.. టెస్ట్ మ్యాచ్‌లో నన్ను ఎగతాళి చేశావ్ కదా, అందుకే బ్లాక్ చేశా అని చెప్పాడు. అవును.. మంచి పని చేశావ్.. నేను అలా చేయకుండా ఉండాల్సింది అని బదులిచ్చా. ఆ తర్వాత విరాట్ నన్ను అన్‌బ్లాక్ చేశాడు. అప్పటి నుంచి మేమిద్దరం మంచి స్నేహితులం అయ్యాం' అంటూ రాసుకొచ్చాడు మ్యాక్స్‌వెల్.

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers, Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road, Ragannaguda, Turkayamijal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| బుధవారం 30 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

## - రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి పిలుపు



**హైదరాబాద్, శాసన సభ న్యూస్ నెట్ వర్క్ :** తెలంగాణ సంస్కృతి, చరిత్ర తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమ ఘట్టాల నేపథ్యాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించేందుకు సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ( ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ) లో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ విభాగం అధిపతిగా కెప్టెన్ పాండురంగారెడ్డి బాధ్యతలు తీసుకున్న కార్యక్రమానికి చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గొప్పతనం, చారిత్రక విశిష్టతను రాబోయే తరం తెలుసుకునే విధంగా రచనలు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ చరిత్రకారులు, కవులు, రచయితలు, సంస్థలు, ఉద్యమకారులు కృషి చేయాలని సూచించారు.తెలంగాణ ఉద్యమ తొలి, మలిదశ ఘట్టాలు, మలిదశ ఉద్యమాన్ని రగిలించిన తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంతకాల సేకరణ, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత గురించి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి వివరించిన ఘట్టాలను, చరిత్రను కూడా రాబోయే తరానికి అందుబాటులో ఉంచాలని చిన్నారెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ తో చిన్నారెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ చరిత్రకు సంబంధించిన రచనలను హెచ్ ఆర్ డీ సంస్థ ద్వారా ప్రచురించాలని శశాంక్ గోయల్ ను చిన్నారెడ్డి కోరగా, అందుకు ఆయన సమ్మతించారు.ఈ సందర్భంగా ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ అధిపతి కెప్టెన్ పాండురంగారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిఆర్ హెచ్ఆర్డి అధికారి మాధవి రావులపాటి, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్పీ పోలీసుల వైఖరిపై నిఘా



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిరసనలు, ఆందోళనల కు దిగిన తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) సిబ్బంది సోషల్ మీడియా ఖాతాలపై నిఘా విభాగం దృష్టి పెట్టింది. టీజీఎస్పీ సిబ్బంది ప్రత్యేకంగా వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని సమాచారం మార్చుకోవడంతోపాటు,అధికారుల తీరుపై అభ్యంతరకర పోస్టింగ్‌లు పెడుతున్నట్లు గుర్తించారు. కొందరు సోషల్ మీడియా వేదికగా ఇతరులను రెచ్చగొడుతూ నిరసనలు తీవ్రతరం చేసే ప్రయత్నాలు చేస్తున్ననట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ మేరకు ఆ తరహా పోస్టింగ్‌లు పెట్టినవారు, తమకు వచ్చిన పోస్టింగ్‌లను ఇతరులకు షేర్ చేసిన వారి వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. అలాంటి వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. కాగా, నిరసనలకు దిగిన వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇప్పటికే పలువురిని సస్పెండ్ చేయడంతోపాటు కొందరిని సర్వీసు నుంచి తొలగించిన ఉన్నతాధికారులు.. మరికొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు బెటాలియన్లలో దర్బార్‌లు నిర్వహిస్తూ సిబ్బంది సమస్యలను అధికారులు వింటున్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి




**తుర్కయాం జాల్,అక్టోబర్ 29:(శాసన సభ ) :** మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తుర్కయాంజాల్ మున్సిపల్ చైర్పర్సన్ మల్ రెడ్డి అను రాధ రాం రెడ్డి అన్నారు. మంగళవారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్ పర్సన్ మల్ రెడ్డి అను రాధ రాం రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ .మున్సిపాలిటీ నూతన కార్యాల యాన్ని రాగన్నగూడ సర్వే నం.471లో ఎకరా స్థలంలో నిర్మించడానికి పాలక వర్గం తీర్మానం చేసి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపా లిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె అయిలయ్య, కౌన్సిలర్లుకుంట ఉదయ శ్రీ గోపాల్ రెడ్డి, తాళ్ల పల్లి సంగీత మోహన్ గుప్త, మేతరి అనురాధ దర్శన్ , కొండ్రు మల్లేశ్, శివలింగంగౌడ్,బొక్క రవీందర్ రెడ్డి,ధన్ రాజ్,డి. ఈ. బిక్షపతి, ఎ. ఈ, చంద్ర శేఖర్ రెడ్డి,పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు 7,037 కోట్లు



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** యాదాద్రి థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం(వైటీపీఎస్) నిర్మాణ అంచనా వ్యయం భారీగా పెరగడంతో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ) నుంచి రూ.7,037 కోట్ల అదనపు రుణం తీసుకునేందుకు జెన్‌కోకు మార్గం సుగమమైంది. అదనపు రుణం కోసం జెన్‌కో చేసిన ప్రతిపాదనను శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడనుంది. ఆ జీవో ఆధారంగా పీఎఫ‌సీ నుంచి జెన్‌కో రుణం పొందనుంది. రూ.25,099 కోట్ల అంచనా వ్యయంతో నల్లగొండ జిల్లా దామరచర్లలో 2015-16లో తెలంగాణ జెన్‌కో 4,000 మెగా వాట్ల సామర్థ్యం ఉన్న వైటీపీఎస్ నిర్మాణాన్ని ప్రారంభించింది. అయితే, ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం క్రమంగా పెరుగుతోంది. తొలుత రూ.29,965 కోట్లకు, అనంతరం రూ.34,543 కోట్లకు ప్రస్తుతం రూ.36,131 కోట్లకు నిర్మాణ అంచనా వ్యయాన్ని సవరిస్తూ ప్రభుత్వానికి జెన్‌కో ప్రతిపాదనలు పంపించింది. విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్(ఎఫజీడీ) అనే సాంకెతికతతో అదనపు పనులు చేపట్టాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేయడంతో వైటీపీఎస్ నిర్మాణ వ్యయాన్ని తొలిసారి సవరించారు. అనంతరం నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, పెట్టుబడి రుణాలపై వడ్డీల భారం పెరుగుతుండడంతో మరో రెండుసార్లు అంచనా వ్యయాన్ని సవరించారు.యాదాద్రి విద్యుత్ కేంద్రంలో ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదు యూనిట్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతమున్న సమాచారం మేరకు నవంబరులో రెండు, డిసెంబరులో ఒక యూనిట్ కలిపి 2,400 మెగా వాట్ల ప్లాంట్ అందుబాటులోకి రానుంది. అయితే, నిర్మాణ వ్యయం భారీగా పెరగడంతో ఈ ప్లాంట్ల నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ ధరలు భారం కానున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం వివిధ ప్లాంట్ల నుంచి సగటును రూ.4.92కు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు. యాదాద్రి ప్లాంట్‌లో ఉత్పత్తయ్యే విద్యుత్ ధర యూనిట్‌కు రూ.8.50 వరకు అవకాశం ఉంది.

# అంతర్జాతీయ స్థాయిలో గాంధీ విగ్రహం ఏర్పాటు హర్షనీయం

**- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**







**చండూర్ అక్టోబర్ 29 (శాసనసభ న్యూస్) :** అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద మహాత్మా గాంధీ విగ్రహం హైదరాబాదులోని బాపు ఘాట్ లో గాంధీ ఆలోచన విధానాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఆమోదంతో ప్రపంచంలో అతి ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి సంఘీభావంగా గాంధీజీ విద్యాసంస్థల యందు జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాఠశాల క్యాంపస్ లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్ముడి జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శం మరియు మార్గదర్శనం కావాలని అన్నారు. బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో భావితరాలు నడవాలని, సుస్థిర విద్య, వైద్యం, సేంద్రీయ వ్యవసాయం, ఇంధనవనరులు, పరిశ్రమల స్థాపన ద్వారా సంపూర్ణ గ్రామస్వరాజ్యం రామరాజ్యం సాధించాలని, తద్వారా గాంధీజీ కలలుగన్న అవినీతిరహిత భారత దేశాన్ని నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి హర్షధ్వానాలతో అధ్యాపకులు మరియు విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫామిలీ ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ చైర్మన్ డా. గున్నా రాజేందర్ రెడ్డి గారి సూచన మేరకు ఈ కార్యక్రమం ఏర్పటు చేయడం చాల సంతోషముగా వుందని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, పాలకూరి కిరణ్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రైతు బీమా పథకాన్ని అమలు చేయాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మంగళ వారం రోజున చింతపల్లి మండలం వింజమూరు గ్రామములో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో తర్వాత నిర్లక్ష్యం జరుగుతుందని విమర్శించారు. ముఖ్యంగా రైతుల కు సంబంధించిన రైతుబంధు, ఉచిత బీమా పథకాన్ని అమలు చేయడంలో కాలయాపన తగదని వెంటనే రైతుల హామీల అమలు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రైతుల పెట్టుబడి కోసం రైతుబంధు పథకం ద్వారా సాయం అందించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఇప్పటికీ ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన నేటికీ ఎక్కడ అమలు కాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగరంతో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు చెరువులు నాళాలు భూములలో అక్రమంగా నేర్పించుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి , మూసి ఒడ్డున పేదలు వేసుకున్న గుడిసెలనకు పునరావాసం కల్పించకుండా ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని వ్యవసాయ కార్మిక ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,500 రూపాయలు ఇస్తానని అది కూడా అమలుకు నోచుకోలేదు తెలియజేశారు. మండల కమిటీ సభ్యుడు దార్ల అమృతాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, పోలోజు బ్రహ్మం, కడారి బాలయ్య, ఆరకంటి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టిన.. వికలాంగుల ఉద్యమం ఆగదు

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**- నవంబర్ 26న చలో హైదరాబాద్**

**- జిల్లా ముఖ్య నాయకుల సమావేశం**



**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 29) :** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టిన వికలాంగుల పింఛన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ప్రశ్నించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం యాచారం మండల కేంద్రంలో వికలాంగుల భవనంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్ అధ్యక్షతన తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఆసర్ల పింఛన్ల పెంపు కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పై యుద్ధం చేయడమే అని అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించిన కార్యాచరణను అమలు చేస్తూ నవంబర్ 5 న యాచారం మండలం పరిధిలో మాల్ లో ఆసరా పింఛన్ న్దారుల సభ ఏర్పాటు చేసి, నవంబర్ 10న రంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఇబ్రహీంపట్నం లో వేలాదిమంది ఆసరా పింఛన్ల దారుల తో జిల్లా సదస్సు నిర్ణయించారు. నవంబర్ 17 నుండి 23 వరకు జిల్లా కలెక్టరేట్ నందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ ఉద్యమం వికలాంగులతో పెద్ద ఎత్తున సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాచారం జంగయ్య, మద్దెల బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, కొమ్ము రాములు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి కందుకూరి నాగరాజు ,జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ, మండల నాయకులు కావలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం









**- విద్యార్థులు క్రీడలతోపాటు విద్యలో రాణించాలి**

**- విద్యార్థులు కళ నృత్యాలతో మారుమోగిన ప్రాంగణం**

**- గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**- రీజనల్ కోఆర్డినేటర్ అధికారి యాదయ్య గౌడ్ ప్రారంభం**

**- ముఖ్య అతిథి నరసింహ**

**- కళాశాల ప్రిన్సిపల్ సోనీ కుమారి**

**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 29) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి సహాద పడతాయని రీజినల్ కోఆర్డినేటర్ అధికారి యాదయ్య గౌడ్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నం, కద్తల్ ఈనెల 23 నుండి 29 వరకు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో 16 బిసి గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు మహేశ్వరం, శేర్లింగంపల్లి, షాబాద్, మొగిలి గిద్దర, చీరెల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఘట్కేసర్, మల్కాజ్గిరి, పరిగి, వికారాబాద్, పురాణ పూర్, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, జహీరాబాద్, హయత్ నగర్, ఈ హాస్టల్ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. సుమారు ఆ రోజులు వివిధ కళా నృత్యాలతో ప్రాంగణంలో మారుమోగింది. విద్యార్థులు ఎర్రజెండా ఎర్రజెండా.. ఆమె పాటతో డాన్సులు స్టెప్పులతో చప్పట్లతో మారుమోగింది. వివిధ సినిమా పాటలతో, దేవుళ్ళ పాటలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులు సందడి చేశారు. క్రీడలు ముగింపు: యాచారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, ఇబ్రహీంపట్నం, కడ్తాల లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల డైరెక్టర్ సురేంద్ర వర్మ హాజరయ్యారు. క్రీడల పోటీలో, విద్యార్థుల కళారూపాలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ సోనీ కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులు నైపుణ్యం కలిగిన విద్యార్థుల తీర్చిదిద్దారని ఆయన ప్రశంసలు అందుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గురుకుల పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కెవిపి రాజు, యాచారం సీఐ శంకర్ కుమార్, ఎస్సై మధు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికల స్వీయ రక్షణకు శిక్షణ.(సెల్ఫ్ డిఫెన్స్)







**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** సమాజంలో ఎదురయ్యే ఘటనలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రయోగాత్మకంగా శిక్షణను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. 5 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు వారంలో మూడుసార్లు కరాటే శిక్షణను ఇస్తున్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాల్లో శిక్షణ పూర్తికాగా, మరికొన్ని పాఠశాల్లో పూర్తి కావొస్తోంది. బాలికలు అధికంగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారు. బాలికలపై రోజు రోజుకూ జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆత్మరక్షణ ఎలా చేసుకోవాలో కరాటేలో మెళకువలు నేర్పిస్తున్నారు. నెల రోజుల పాటు బాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్లకు గౌరవ వేతనంగా నెలకు రూ.5వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తోంది.ఈ నేపథ్యంలో మంచాల మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు బాలికలకు మూడు నెలల పాటు ఇచ్చే శిక్షణలో జూడో కరాటే, కేట్ కరాటే, ఫైట్ కరాటే, నాన్ చాక్, ఆర్చరీ శిక్షణ, యోగ, సెల్ఫ్ డిఫెన్స్ కు మెలకువలు శిక్షణ ఇస్తున్నామని కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ అన్నారు. గతంలో చాలా పాఠశాలల్లో శిక్షణ తీసుకున్న



కొన్ని పాఠశాలల్లో బాలికలు బ్లాక్, రెడ్,గ్రీన్ బెల్టుల అర్హత పొందారని గ్రాండ్ మాస్టర్, కరాటే శిక్షకురాలు నందిని అశోక్ తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కరాటే శిక్షణ ఉపయోగకరంగా ఉంది వాణిశ్రీ , తొమ్మిదవ తరగతి

కరాటే శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మరక్షణకు ఈ విద్య ఎంతో తోడ్పడుతుంది. శిక్షణ ఇచ్చే మాస్టర్ తర్ఫీదు బాగుంది. శిక్షణ ముందు కంటే ప్రస్తుతం మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను చూస్తే భయమేస్తోంది. తమను తాము ఎలా రక్షించుకోవాలో శిక్షణలో నేర్పుతున్నారు. ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం కరాటే శిక్షణ నిరంతరం ఇవ్వడంతోపాటు బాలికల రక్షణకు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

# రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి - టీజేఎస్

**చండూర్ అక్టోబర్ 29 శాసనసభ న్యూస్) :** తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఎవరు అని వెతికితే ప్రొఫెసర్ కోదండరాం ప్రముఖంగా కనిపిస్తారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన ఉండి ప్రతిపక్ష నేతగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన నాయకుడు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాత్రమే, 2021 మే నెలలో కృష్ణ జలాల పరిరక్షణ పేరుతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుటకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేచుటకు నల్గొండ జిల్లా కేంద్రం ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ మునుగోడు అక్కంపల్లి శ్రీశైలం స్వర్గం వరకు 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. ఆనాడే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఓడిస్తాం అని చెప్పాము ఓడించాము..తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సమూహాలు, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగానే పని చేస్తాము. తెలంగాణ జన సమితిని బలోపేతము చేయుటకు ఉద్యమకారులు ప్రజాస్వామ్యవాదులు వివిధ వర్గాల ప్రజలు తెలంగాణ జన సమితిలో చేరాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి



గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ కోరినారు. స్థానిక సంస్థలలో ఎన్నికలలో టీజేఎస్ పాల్గొంటుందని అన్నారు.ఈరోజు మునుగోడు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రారంభించి మాట్లాడినారు. రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ పడిన కరువు భత్యమును (5డి.ఎ.లను) వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాల్గ యాదయ్య కట్ల జగన్నాథం, పప్పుల సుదర్శన్, పి రాములు తదితరులు పాల్గొన్నారు.పన్నాల గోపాల్ రెడ్డి మాల్గ యాదయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ అక్టోబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :-** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం దేవరకొండ మండల పరిధిలోని పలు గ్రామాలకు మరియు పట్టణాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణి చేశారు.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని,గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.నియోజకవర్గంలో విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ అభివృద్ధిలో పరుగు పెట్టించడం జరుగుతుందని, అందులో భాగంగానే ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా 500 రూపాయలకే సిలిండర్లు సన్నవడ్లకు 500 బోనస్ తో పాటు అనేక పథకాలను అందించడం జరుగుతుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నూతన పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక తో పాటు



అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.నియోజకవర్గంలో వందలాది మంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజి %గ్రుజ% అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్,భవాని పవన్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, ఎంపీటీసీ జీవన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, సాయి రాథోడ్,యువ నాయకులు అశోక్,బాబు రామ్ నాయక్,రెవెన్యూ అధికారి రమణా రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ, నిర్బంధాన్ని ఖండిద్దాం

## - ఇబ్రహీంపట్నం లో కార్మికుల సంఘీభావ నిరసన.




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** క్యూబా పై విధించిన క్రిమినల్ నిర్బంధాన్ని ఎత్తివేయాలని రంగారెడ్డీ జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లో కార్మికుల నిరసన వ్యక్తం చేశారు. అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, దిగ్భంధానికి ముగింపు పలకాలని సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు...అమెరికా విధించిన దిగ్భంధానికి క్యూబా ఆర్దికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయింది.ప్రస్తుతం వ్యవసాయ నిర్వహణకు సంబంధించిన ఇంధనం, నూనె లు, మరియు లూబ్రికేషన్ల కోరత, ఎరువులు, పురుగులమందులు, కోరత, రైతులు వాడే యంత్రాల విడిభాగాలు ట్రాక్టర్లు, హర్వెస్టర్లు , రవాణా సాధనాలు, మరియు ముడిసరుకు లనుఅందుబాటులో లేకుండా చయటంతో వ్యవసాయం మందగించింది.11మిలియన్ ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. థర్మల్ ఎలక్ట్రికల్ పవర్ ప్లాంట్ కు చమరు నిలిపివేశారు. సమస్యలతో క్యూబా దేశం పై అమెరికా విధించిన వాణిజ్య ఆర్థిక దిగ్భంధాని విరమించుకోవాలని, ఆకలి తో అలమటిస్తున్న క్యూబా ప్రజలకు అండగా నిలిచి దైనందిన జీవితాన్ని గడపటానికి రంగారెడ్డి జిల్లా సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు....ఈకార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, రంగారెడ్డి జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ కార్యదర్శి గ్యార పాండు, సిఐటియు జిల్లా నాయకులు, ఏర్పుల నర్సింహా, ఏల్లేష్, బాలమణి, సావిత్రి,మల్లమ్మ, చంద్రయ్య, జగన్, బుజ్జి, కమిలి, పద్మమ్మ, కిష్టమ్మ, దాసు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం డిపోలో హెల్త్ చెకప్



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** తెలంగాణ రోడ్డు ప్రమాణ సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం ఇబ్రహీంపట్నం డిపోలో కాల్ హెల్త్ వారి ఆధ్వర్యంలో డి. ఎం వెంకట్ నర్సప్ప ద్వారా మంగళవారం గ్రాండ్ హెల్త్ చెకప్ ప్రోగ్రామ్ ప్రారంభించబడినది. ఈ గ్రాండ్ హెల్త్ చెకప్ లో ఉద్యోగస్తుల జీవిత భాగస్వామికి ఉచిత మెడికల్ టెస్టులు చేయబడినవి. ఈ టెస్టులలో ఎవరికైనా మరి ఇబ్బందిగా ఉన్నచో వారికి ఉచిత ట్రీట్మెంట్ చేయబడునని తెలిపారు కాదు నిన్నేమైనా తెలుసా. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట్ నరసప్ప, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## దేవరకొండ నూతన ఆర్డీవోగా రమణారెడ్డి



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** దేవరకొండ ఆర్డీవోగా రమణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు.ఇంతకు ముందు విధులు నిర్వహించిన దేవరకొండ ఆర్టీవో శ్రీరాములు నీ గోదావరికిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. దేవరకొండ నియోజకవర్గం లో శ్రీరాములు రెండు సంవత్సరాలు ఆర్డీవో గా పని చేశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్టీవోకు పలువురు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## చండూరు ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి



**చండూరు అక్టోబర్ 29 (శాసనసభ న్యూస్):** చండూరు ఆర్డీవోగా శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ సుబ్రమణ్యం మహబూబ్నగర్ జిల్లా వనపర్తి రెవెన్యూ డివిజన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవికి పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపాలనే ప్రయత్నాన్ని ఆపినందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10గంటలకు దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు,యువజన,విద్యార్థి విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంను అర్హులకు అందేలా అధికారులుగా మనం కృషి చేద్దాం





### - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే సూపరిటెండెంట్లకు, ఎన్యూమినేటర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆర్డిఓలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా ప్రణాళిక అధికారులతో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ ముందుగా నూతనంగా ఈ జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషం అన్నారు. జిల్లాలో విధులు నిర్వహించడానికి అవకాశం రావడం, ఈ అవకాశాన్ని నిర్వర్యం చేయకుండా ఇంకా బాధ్యతగా చేయడానికి ప్రత్యేకంగా రాష్ట్ర రాజధానికి అనుకోని ఉన్న మన జిల్లాకు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే తరుణంలో జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన బాధ్యతను నిర్వీర్యం చేయకుండా బాధ్యతతో ఉద్యోగం నిర్వహిస్తే ప్రభుత్వంలో వారు పై స్థాయి ఉద్యోగులుగా ఎదుగుతారన్నారు.మన జిల్లాలో ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న ప్రతి పథకంను గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి స్థాయి పౌరులకు అందేలా కార్యచరణ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి జిల్లా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి బాధ్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి పౌరుడికి సేవకులమై సేవలందించాలన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో ఆర్థికంగా ఎంత ఎదిగిన ఒకనొకస్థాయిలో చేసే తప్పులతో ఉద్యోగాల నుండి తొలగి రోడ్డున పడే వ్యవస్థలోకి వెళ్ళిపోతాం అన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగా మనకు అందిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, ఉద్యోగిగా ఏమరపాటుతో, నిర్లక్ష దోరణిలో ఉంటే వారికి ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగి తనతోటి ఉద్యోగులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ, జిల్లాలో 100 శాతం టీమ్ వర్క్ తో జిల్లాను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడాలని గ్రామ స్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు శ్రద్దగా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జిల్లాకు ఎలాంటి నిందలు తలపెట్టకుండా బాధ్యతయుతంగా అందరం కలిసి కట్టుగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నాణ్యతగల, నిజాయితీగల అధికారిగా జిల్లాలో మెలగాలన్నారు. కలెక్టర్ తన ఉద్దేశంలో జిల్లా ఇప్పడికే పని చేస్తున్న అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించినందువల్లనే రాష్ట్ర రాజదాని అనుసందనాల్లో విధులు నిర్వహిస్తున్నామని మరో మారు గుర్తు చేశారు.అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ లో పాల్గొన్న ఎన్యూమినేటర్, ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా 10 శాతం ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 56 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారిగా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏంపిడిఓలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక డేటాను ఈ నెల 30వ తారీఖు వరకు అందించాలని అన్నారు. అనంతరం పూర్తి స్థాయిలో డేటాను కనీసంగా నవంబర్ 1వ తేదీలోపు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

## సీ సీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### - ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 29 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ పల్లి 3 వ వార్డులో బస్ స్టాప్ నుండి అంగన్వాడి వరకు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్ కంతి సంధ్య దయాకర్, స్థానిక నాయకులు బత్తుల వీరారెడ్డి, వడాల రాజు, శ్రీశైలం, డి ఈ స్వరన్ కుమార్, వార్డు ఆఫీసర్లు,స్థానిక పెద్దలు, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

